
తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-28-జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 62 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# అనుమతులు లేని ఆస్పత్రి, డీఎన్ఏ టెస్టులో నిజం బట్టబయలు

- అనుమతులు లేని ఆస్పత్రి, గడువు ముగిసిన రిజిస్ట్రేషన్
- దంపతులకు మోసం: ఐవీఎఫ్ కాదు, సరోగసీ పేరుతో నాటకం
- అసలు సరోగసీ కాదు, డీఎన్ఏ పరీక్షతో అసత్యం బయటపడింది
- నిపుణులే లేని సిబ్బంది, చైల్డ్ ట్రాఫికింగ్‌పై కేసు నమోదు



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సికింద్రాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఆ ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరిందని చెప్పారు. టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వ్యవహారంపై ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో పలు విషయాలను డీసీపీ వెల్లడించారు. సంతానం కలగని దంపతులను ఆస్పత్రి నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత మోసగించారని చెప్పారు. "సంతానం కలగకపోవడంతో రాజస్థాన్‌కు చెందిన దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లారు. దంపతులకు డాక్టర్ నమ్రత పలు పరీక్షలు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని.. సరోగసీ ద్వారా పొందవచ్చని చెప్పారు. రూ.30లక్షలు ఖర్చు అవుతుందన్నారు. సరోగసీ కోసం విశాఖకు చెందిన దంపతులను ఒప్పించానని నమ్రత చెప్పారు. వారు రూ.5లక్షలు అడిగారని తెలిపారు. దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నామన్నారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించారు. అనుమానంతో డీఎన్ఏ టెస్టు చేస్తే.. కొన్నాళ్ల తర్వాత విశాఖ ఆస్పత్రిలో ఓ బాబును దంపతులకు ఇచ్చారు. సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నారన్నారు. డాక్టర్ అడిగిన అదనపు డబ్బులు కూడా దంపతులు ఇచ్చారు.

మిగతా 2లో

# బీసీలకు న్యాయం చేసిన కేసీఆర్‌కు మళ్లీ అవకాశం ఇవ్వాలి

- కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌లో 25 వేల ఉద్యోగాల భరోసా
- కాంగ్రెసు నేతల గుండాగిరితో పరిశ్రమలు పారిపోతున్నాయ్
- స్వయం సహాయక బృందాలకు రూ.3000 కోట్లు బకాయ్, ఇచ్చిందేమో రూ.300 కోట్లు
- గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం కోసం కోర్టు చెప్పినా స్పందించని రేవంత్ ప్రభుత్వం
- యూరియా లైన్లను తొలగించిన కేసీఆర్, కాలుష్య పాలనతో తిరిగి కష్టాల్లో రైతులు
- ఆజం జాహీ మిల్లు మూత – పద్మశాలీల వలసలు, కేసీఆర్ మళ్లీ స్వరాష్ట్రంలో ఉద్యోగాల కలలు
- మడికొండలోని 100 ఎకరాల షెడ్లను నిరుపయోగంగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా బహుజనులకు సరైన ప్రాధాన్యత ఇచ్చేది కేసీఆర్ మాత్రమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరకాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేసిన కేటీఆర్, స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజారిటీలతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు సెట్ అవుతారని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్కులో 25 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తాము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలన్న కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన రూ. 137 కోట్ల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో రూ. 297 కోట్లకు పెరిగాయన్నారు. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు రూ. 167 కోట్లు దోచుకోవాలనుకున్నారని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడి చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదన్న కేటీఆర్, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామన్నారు. తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 వేల రూపాయలు బాకీ ఉన్నది. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్టు స్వయం సహాయక బృందాలకు రూ. 3000 కోట్లు ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం రూ. 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటున్నది. స్థానిక సంస్థల ఎన్నికల

మిగతా 2లో

# కేటీఆర్‌పై సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు వాస్తవమే

కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై భాజపా ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు వాస్తవమేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. సీఎం రమేశ్ సవాల్‌కు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. వారిద్దరి మధ్య బహిరంగ చర్చ ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. "కేటీఆర్‌తో చర్చకు సీఎం రమేశ్‌ను నేను తీసుకొస్తా. బహిరంగ చర్చకు తేదీ, సమయం కేటీఆర్ చెప్పాలి. భారత రాష్ట్ర సమితి కుటుంబ పార్టీ, అవినీతి పార్టీ అని ఎన్నో సార్లు చెప్పాం. ఆ పార్టీని భాజపాలో చేర్చుకునే ప్రసక్తే లేదు. ప్రధాని మోదీ నిజామాబాద్ సభలో ఇదే చెప్పారు" అని బండి సంజయ్ అన్నారు.



# మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



- శుభాంశు శుక్ల విజయంపై దేశం గర్వించింది: మోదీ
- చిన్నారుల్లో అంతరిక్షం పట్ల పెరుగుతున్న ఆసక్తి
- వోకల్ ఫర్ లోకల్ ఆత్మనిర్భర్ భారత్‌కు బలం
- ఇన్నోవేషన్‌కు ప్రోత్సాహం ఇచ్చే ఇన్‌స్పైర్–మానక్ అభియాన్
- ఇంటర్నేషనల్ ఒలింపియాడ్‌లలో భారత విద్యార్థుల ఘనత
- 200కు పైగా స్పేస్ స్టార్టప్‌లు.. అభివృద్ధి దిశగా మరో అడుగు
- ఆగస్టు విప్లవాల మాసం.. చరిత్రను గుర్తు చేసిన ప్రధాని

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర విజయవంతం కావడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. అంతరిక్షంపై చిన్నారుల్లో ఆసక్తి నానాటికీ పెరుగుతోందని చెప్పారు. అంతరిక్ష రంగంలో 200కుపైగా స్టార్టప్ కంపెనీలు ఏర్పాటయ్యాయని తెలిపారు. ఆయన ఆదివారం 124వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'ఆత్మనిర్భర్ భారత్'కు అతిపెద్ద ఆధారం 'వోకల్ ఫర్ లోకల్' అని పునరుద్ఘాటించారు. '2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్' అనే లక్ష్య సాధన కోసం

మిగతా 2లో

# పార్టీ పేరు మార్చినప్పుడే రాష్ట్రాన్ని వదిలేసినట్లే

- తెలంగాణను వదిలినప్పటికీ బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లేదని విమర్శ
- కేటీఆర్–సీఎం రమేశ్ భేటీపై స్పష్టత ఇవ్వాలంటూ ఆది శ్రీనివాస్ డిమాండ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ పదాన్ని పార్టీ నుంచి తీసి భారత రాష్ట్ర సమితిగా మార్చుకున్నప్పుడే రాష్ట్రంతో ఆ పార్టీకి బంధం తెగిపోయిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్రాన్నిచ్చిన సోనియా గాంధీ వద్ద తెరాస (ఇప్పటి భారత రాష్ట్ర సమితి)ను విలీనం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని,

మిగతా 2లో



# తెలంగాణలో ఒంటరిగా బీజేపీ పోటీ

- తెలంగాణలో అన్ని ఎన్నికలకూ సింగిల్‌గా బీజేపీ బరిలోకి వస్తుంది
- హాస్టళ్లలో కలుషిత ఆహారంపై సీఎం స్పందించాలి: రామచందర్‌రావు డిమాండ్

2లో



# ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని బీజేపీ దాచాలని చూస్తోంది

- ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ బాధ్యతలోనే ఉంది
- తెలంగాణ రైతులను గందరగోళానికి గురిచేస్తున్న బీజేపీ నేతలు
- కేంద్రం సరైన ఎరువుల సరఫరా చేయకుండా కాంగ్రెస్‌పై దుష్ప్రచారం
- రైతులకు రాజకీయాలు అవసరం లేదు, వాస్తవాలు చెప్పాలని బీజేపీకి హితవు
- రామచంద్రరావు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- బీజేపీకి కనీసం వ్యవసాయంపై స్పష్టత లేదు: ఘాటుగా స్పందించిన పొన్నం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావుకి మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రామచంద్రరావుకి గ్రామీణ ప్రాంతాలు, వ్యవసాయం, ఎరువులు ఎక్కడి నుంచి వస్తాయో సరిగా తెలియనట్లు ఉందని విమర్శించారు. మిగతా అన్నిరకాల విత్తనాలు, నీళ్లు, విద్యుత్ అన్నిరకాల వస్తువులు రాష్ట్రాలు ఇస్తాయని.. ఎరువుల తయారీ కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉంటాయని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ నేతలు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి సరైన విధంగా ఎరువులు సరఫరా చేయమంటే చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేంద్రప్రభుత్వం ఎరువులు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తలేదని బీజేపీ నేతలు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. దేశంలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ పట్ల కేంద్రప్రభుత్వం వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రామచంద్రరావు మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీసీలకు న్యాయం చేసిన కేసీఆర్‌కు మళ్లీ అవకాశం ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క సారక్క, రాణి రుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలి. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ క్యాడర్‌ను కేసీఆరే వచ్చిండని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించండి అని కేటీఆర్ కోరారు.

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేసుకునేది. అందుకే ఆయన సీఎంగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదు. టైంకి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నాడు. పరకాల నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తున్నది. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుదాం. అసెంబ్లీలో కొట్లాడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

తెలంగాణ షాన్‌గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడింది. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డుకి పావు సేరు అమ్ముకున్నారు. ఆజం జాహి మిల్లు మూతపడడంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్ వలస పోయారు. అలా వలస పోయిన వాళ్లందర్నీ స్వరాష్ట్రంలో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పారు. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారత దేశంలోనే అతి పెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కీటెక్స్ సంస్థ 2400 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టింది. దాంతో పాటు యంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ ఎకో అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022 23 నాటికి ఒక టెక్స్ టైల్ పార్కులో ఒక యూనిట్‌ను ప్రారంభించాం. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత మేము తీసుకుంటాము. శ్రామికులుగా సూరత్‌కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# అనుమతులు లేని ఆస్పత్రి, డీఎన్ఏ టెస్టులో నిజం బట్టబయలు

(మొదటి పేజీ తరువాయి)



ఈ కేసులో నమ్రత అసలు సరోగసీ చేయలేదు. శిశువు వద్దనుకున్న అస్సాంకు చెందిన ఒక మహిళకు రూ.90వేలు చెల్లించారు. ఆమెకు శిశువు పుట్టగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అనుమానం వచ్చింది. దీంతో డీఎన్ఏ టెస్టు చేయించారు. ఈ క్రమంలో శిశువు ఆ దంపతులకు చెందినది కాదని తేలింది.

డాక్టర్, సిబ్బంది సరైన నిపుణులు కాదు

సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబంధనలు ఉల్లంఘించారు. ఆ ఆస్పత్రికి సరైన అనుమతులు లేవు.. చాలా ఫిర్యాదులు కూడా ఉన్నాయి. డాక్టర్, సిబ్బంది ఎవరూ సరైన నిపుణులు కాదు. ఆస్పత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్‌కు 2021లోనే గడువు తీరింది. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అందుకే ఆస్పత్రిని మూసివేస్తున్నట్లు కోర్టుకు చెప్పారు. ఆస్పత్రిని చాటుమాటుగా నిర్వహిస్తున్నందున అధికారులు గుర్తించలేకపోయారు. ఇది సరోగసీ కాదు.. చైల్డ్ ట్రాఫికింగ్. న్యాయవాదినని చెప్పుకొని నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించారు. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశాం. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేశాం'' అని డీసీపీ రష్మీ పెరుమాళ్ వివరించారు.

# మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)



కృషి చేస్తున్నామని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. గత కొన్ని వారాల్లో క్రీడలు, సైన్స్, సాంస్కృతికం తదితర రంగాల్లో ఎన్నో ఘనతలు నమోదయ్యాయని, అవి ప్రతి భారతీయుడికీ గర్వకారణమని చెప్పారు.

శుభాంశు శుక్ల అంతరిక్ష యాత్రతో దేశమంతా పులకించిపోయిందని, ఆయన క్షేమంగా తిరిగి వచ్చాక గర్వంతో ఉప్పొంగిపోయిందని, ప్రతి హృదయం సంతోషంతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు.

2023 ఆగస్టులో చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైనప్పుడు భారతీయులు ఎంతగానో గర్వించారని గుర్తుచేశారు. చిన్నారుల్లో సైన్స్, అంతరిక్షం పట్ల ఆసక్తి పెరిగిందని, చంద్రుడిపైకి చేరుకుంటామని చెబుతున్నారని వెల్లడించారు. స్పేస్ సైంటిస్ట్ కావాలన్న ఆలోచన వారిలో నాటుకుందని, ఇదొక శుభ పరిణామమని ఉద్ఘాటించారు. 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

**ఒలింపియాడ్‌లో మన విద్యార్థుల ఘనత**

“చిన్నారుల్లో నూతన ఆవిష్కరణ పట్ల ఉత్సాహం పెంచడానికి ఇన్‌సైపర్-మానక్ అభియాన్ ప్రారంభించాం. ఒక్కో పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేశాం. లక్షలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో చేరారు. చంద్రయాన్-3 తర్వాత వారి సంఖ్య రెట్టింపయ్యింది. స్పేస్ స్టార్టప్‌లు ఐదేళ్ల క్రితం కేవలం 50 ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య 200 దాటేసింది.

21వ శతాబ్దంలో నూతన శక్తితో సైన్స్ పురోగమిస్తోంది. కొన్ని రోజుల క్రితం ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో మన విద్యార్థులు దేవేశ్ పంకజ్, సందీప్ కుచీ, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరి పతకాలు గెలుచుకున్నారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు. ఇంటర్నేషనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ లో మన విద్యార్థులు ఆరు పతకాలు సాధించారు.

**విప్లవాల మాసం ఆగస్టు**

ఆగస్టు రాబోతోంది. ఆగస్టు అంటే విప్లవాల మాసం. 18 ఏళ్ల స్వాతంత్ర్య సమర యోధుడు ఖుదిరాం బోస్‌ను ఆగస్టులోనే బ్రిటిష్ పాలకులు ఉరి తీశారు. లోకమాన్య బాల గంగాధర్ తిలక్ ఆగస్టు 1న మరణించారు. ఆగస్టు 8న గాంధీ నాయకత్వంలో క్విట్ ఇండియా ఉద్యమం మొదలైంది. ఆగస్టు 15న మనకు స్వాతంత్ర్యం వచ్చింది. దేశ విభజన కూడా ఇదే నెలలో జరిగింది. ప్రతిఏటా ఆగస్టు 14వ తేదీని 'విభజన అకృత్యాల సంస్మరణ దినం'గా నిర్వహించుకుంటున్నాం. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం ఆరంభమైంది. స్వదేశీ ఉత్పత్తులు వాడాలన్న పిలుపునకు అప్పటి ప్రజలు స్పందించారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఏటా ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నాం.

# తెలంగాణలో ఒంటరిగా బీజేపీ పోటీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణలో భాజపా ఎప్పటికీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సింగిల్‌గానే బరిలో ఉంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల అనారోగ్య పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. హాస్టళ్లలో విద్యార్థులకు సరైన భోజనం పెట్టడం లేదని.. కలుషిత ఆహార ఘటనలపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

# రజకుల అభివృద్ధికై మేధావులు కృషి చేయాలి

హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు:

రజకుల సాంఘిక, రాజకీయ అభివృద్ధికై సమాజంలో ఉన్న మేధావులైన రజకులు కృషి చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రజక అభివృద్ధి సంఘం సభ్యులు చిట్యాల బిక్షపతి కోరాడు. ఆదివారం హాసన్ పర్తి ఆదర్శ రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పదవి విరమణ చేసిన రజక సభ్యులకు, భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులుగా ఎన్నికైన రజక సోదరులకు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అందుకు మేధావులైన రజకులు వారికి తోడ్పాటు అందించాలని కోరాడు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 30 ఏళ్ల పాటు విధులు నిర్వహించి సమాజానికి సేవ చేసిన రజకులు పదవి విరమణ పొందిన తర్వాత రజకుల అభివృద్ధికై వారి సమయాన్ని కేటాయించాలని ఆయన సూచించాడు. రజకులు రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయంగా పోటీలో ఉండాలని వారికి గ్రామంలో ఉన్న రజకులు ఒక తాటిపైకి వచ్చి తోడ్పాటు అందించాలని కోరాడు. ఆదర్శ రజక సహకార సంఘం హసన్ పర్తి సంఘం అధ్యక్షుడు గోపరాజు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న రజకులు ఐకమత్యంతో పార్టీలకతీతంగా పనిచేసే రజకులను ప్రోత్సహించాలని సూచించాడు. రాజకీయ పార్టీలు సైతం జనాభా ప్రాతిపదికన రజకులకు సరైన అవకాశాలను కల్పించాలని ఉదయ్ సూచించాడు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగం చేసి విరమణ పొందిన ఎలుక రాజు సాంబయ్య, గోపరాజు కుమారస్వామి, గోపరాజు సారయ్య, గోపరాజు సుధాకర్ లతోపాటు భద్రకాళి దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులైన పాలడుగుల ఆంజనేయులు, ఓరుగంటి పూర్ణచందర్ లను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ రజక సహకార సంఘం సభ్యులైన గుడికందుల కుమారస్వామి. ఎలుక రాజు కుమారస్వామి, తంగళ్ళపల్లి సారయ్య, గోపరాజు కనకస్వామి, ఎలుక రాజు సదానందం, తంగళ్ళపల్లి సాంబమూర్తి, గుడికందుల సురేష్, గోపరాజు యాదగిరి , గుడికందుల కనుకస్వామి(బ్యాంక్) తదితరులు పాల్గొన్నారు.






# ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని బీజేపీ దాచాలని చూస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ వెళ్లి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దగ్గర కూర్చొని తెలంగాణ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయించాలని కోరారు మంత్రి పొన్నం ప్రభాకర్.

రైతుల దగ్గర తమకు రాజకీయాలు అవసరం లేదని స్పష్టం చేశారు. యావత్ రైతాంగం ఎరువులు కావాలని డిమాండ్ చేస్తోందని.. కేంద్ర ప్రభుత్వాన్ని ఎరువులు సరిపడా సరఫరా చేయాలని తాము కోరుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత కేంద్రమంత్రిని కలిశారని.. ఎరువులు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. బీజేపీ నాయకత్వానికి కనీసం దున్నపోతు మీద వాన పడ్డట్లుగా కూడా లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎరువులు దాచిపెడుతోందని రామచంద్రరావు అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు మంత్రి పొన్నం ప్రభాకర్. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎరువులు వచ్చిన స్టాక్ ఎంత.. సరఫరా ఎంత రావాల్సిందో ముందు తెలుసుకోవాలని సూచించారు. రామచంద్రరావు వెంటనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే ప్రయత్నం చేయాలని కోరారు. వ్యవసాయం, రైతులు, పల్లెలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు అంటే ఆయనకి తెలియదని.. హైదరాబాద్‌లో కూర్చొని ఏది పడితే అది మాట్లాడతానంటే నడవదని హెచ్చరించారు. రైతులు అర్థం చేసుకోవాలని.. ఎరువులు కేంద్రం పరిధిలో ఉంటాయని చెప్పుకొచ్చారు. అన్నదాతలను ఇబ్బంది పెట్టే విధంగా బీజేపీ నేతలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు సరిపడా ఎరువులు ఇవ్వాలని రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నామని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# పార్టీ పేరు మార్చినప్పుడే రాష్ట్రాన్ని వదిలేసినట్లే

(మొదటి పేజీ తరువాయి)

పదేళ్లు అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్ వ్యాపారులకే కాంట్రాక్టులు ఇచ్చారని విమర్శించారు.

“కేటీఆర్.. పార్టీ విలీనం కోసం భాజపా ఎంపీ సీఎం రమేశ్ ఇంటికి మీరు వెళ్లారా? లేదా? కవితపై ఉన్న ఈడీ, సీబీఐ కేసులు కొట్టివేస్తే భాజపాలో భారత రాష్ట్ర సమితిని విలీనం చేస్తామని చెప్పారా లేదా? భారత రాష్ట్ర సమితి ఒక అవినీతి పార్టీ అని.. ఆ పార్టీ విలీనం వద్దంటే వద్దని భాజపా పెద్దలు అన్న మాట వాస్తవమా కాదా?మీరు సమాధానం చెప్పాలి. కొన్ని సామాజిక వర్గాలను కూడా మీరు తిట్టినట్లు సీఎం రమేశ్ చెప్పారు. విషయాన్ని పక్కదారి పట్టించకుండా ధైర్యం ఉంటే సీఎం రమేశ్‌కు సమాధానం చెప్పాలి. కేటీఆర్ వైఖరిని రాష్ట్ర ప్రజలు గమనించాలి''అని ఆది శ్రీనివాస్ అన్నారు.



# మహిళా సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తున్న బీఆర్ఎస్

**మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య**

**పరకాల, తెలంగాణ ముచ్చట్లు:**



పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పరకాలలో కేసీఆర్ కిట్లు, కుట్టుమిషన్లను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ ..."గడచిన దశాబ్ద కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సాధికారతకు కృషి చేసింది. కేసీఆర్ కిట్లు, కుట్టుమిషన్లు వంటి కార్యక్రమాలు మహిళల ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడుతున్నాయి. పరకాలలో ఈ కార్యక్రమం జరగడం అభినందనీయం. రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం అనివార్యం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన రాజయ్య

అంతకుముందు కరుణాపురం నేషనల్ హైవే వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య స్వయంగా పూల బొకే అందించి స్వాగతం పలికారు.పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు హాజరై సిఎం సిఎం అంటూ నినాదాలు చేస్తూ హోరెత్తించారు.

# సంక్షోభంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

- **ప్రజా ఉద్యమాలే ప్రత్యామ్నాయం**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్**

**కాప్రా,తెలంగాణ ముచ్చట్లు:**




ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రజా ఉద్యమాలే మార్గమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అభిప్రాయపడ్డారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కమలా నగర్‌లో జరిగిన సిపిఎం శాఖా కార్యదర్శుల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సమావేశం ప్రారంభంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్‌కు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పాలడుగు భాస్కర్ "నయా ఉదారవాద విధానాలు, పెట్టుబడిదారుల అనుకూల ఆర్థిక విధానాలే ఈ సంక్షోభానికి కారణం. అమెరికా, శ్రీలంక, బంగ్లాదేశ్ లాంటి దేశాలు తగిన పాఠాలుగా నిలుస్తున్నాయి. భారత్ కూడా అదే దిశగా వెళ్తోంది," అని హెచ్చరించారు.

మోడీ ప్రభుత్వ విధానాలను తప్పుబట్టిన ఆయన "కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవస్థను తాకట్టు పెడుతున్నారు. సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతోంది. ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. రైతులకు పాలు, సోయాబీన్ దిగుమతుల వల్ల ధరలు పడిపోతున్నాయి. దేశ ప్రజలకు మేలు కలగని ఒప్పందాలు అమెరికాతో కుదురుస్తున్నారు," అని వ్యాఖ్యానించారు.

మతతత్వాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడుతూ "పాల్గాం ఘటనపై ట్రంప్ వ్యాఖ్యలకు మోడీ మౌనంగా ఉండటం అనుమానాస్పదం. హిందుత్వ శక్తుల కుతంత్రాలకు ఇది సంకేతం," అని అన్నారు. ప్రభుత్వ రంగాల విలీనాలు, సహజ వనరుల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ "మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న చర్యలు, కార్పొరేట్ ప్రయోజనాలకోసమే" అన్నారు. జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ "మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం కొనసాగాలి. ప్రజా సమస్యలపై చొరవగా వ్యవహరించి పార్టీని బలోపేతం చేయాలి" అని అన్నారు. కార్యవర్గ సభ్యుడు కె. రవి "స్థానిక సమస్యలపై ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించాలి. యువతను ఆకర్షించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేయాలి" అని తెలిపారు. ఈ సమావేశంలో ఐ. రాజశేఖర్, ఎ. అశోక్, ఎం. వినోద్ తదితర జిల్లా నాయకులు, కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

- **తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి**

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:**




పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు.వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు . పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచూరించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరపున నిర్వహిస్తామని అన్నారు.

ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,టియుడబ్ల్యూజే (ఐ జె యు) అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తిలో ఉక్కులాంటి యువతరం తయారు కావాలి

- **డీసీపీ రాజా మహేంద్ర నాయక్**

**పాలకుర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయం స్వాగత తోరణం ఎదురుగా స్థాపించిన ఛం జిమ్ సెంటర్‌ను డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని వ్యాయామ శిక్షకుడు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... యువతలో వ్యాయామ పరంగా చైతన్యం పెంచడం హర్షణీయమని, పాలకుర్తిలో ఇదే మొదటి వ్యాయామ కేంద్రంగా గుర్తుంచుకోవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణకు మందులు, చికిత్సలకు మాత్రమే పరిమితం కాకుండా వాకింగ్, జాగింగ్, యోగా, జిమ్ వంటి సాధనాల ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

వయస్సు, లింగం, సామాజికఆర్థిక పరిస్థితుల తేడా లేకుండా ప్రతిఒక్కరూ తమకు అనుకూలంగా వ్యాయామ సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. చిన్నారుల ఎదుగుదలలో శారీరక శ్రమ, పౌష్టికాహారం కీలకమైందని పేర్కొన్నారు. జిమ్‌కు వెళ్లే యువత తప్పనిసరిగా నిపుణుల సూచనలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ జానకిరాం రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, పలువురు యువకులు పాల్గొన్నారు.

## వరి నాట్లలో మునిగిన కూలీలతో మమేకమైన మంత్రి సీతక్క

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు:**

వరిసాగు సాగుతున్న పొలాల్లో కూలీలను ఆప్యాయంగా పలకరించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ఆకర్షణగా నిలిచారు. మడమ తడిపి పొలంలోకి దిగిన ఆమె, నాట్లలో నిమగ్నమైన కూలీలను పలకరిస్తూ వారి పనితీరు, కష్టాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల్లో పనిచేస్తున్న కూలీల కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన కవర్లను వారికి అందజేశారు. కవర్లను స్వయంగా తొడిగిచ్చిన మంత్రి, శ్రమజీవుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు.

రేషన్ కార్డులు, ఇళ్ల పథకాలు, ఇతర ప్రభుత్వ సేవల లబ్ధి గురించి వివరాలు తెలుసుకున్న ఆమె, త్వరలోనే అర్హులందరికీ అవసరమైన పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

కూలీలతో మమేకమవుతూ సాదాసీదా శైలిలో మాట్లాడిన సీతక్కను చూసి వారికి ఆనందం వెల్లివిరిసింది.





## పోచమ్మ తల్లిని దర్శించుకున్న కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు ఉప్పల్ నల్ల చెరువు సమీపంలోని పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న కార్పొరేటర్, భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేయించారు. ఆలయానికి వచ్చే భక్తుల నుండి వారి అనుభవాలను అడిగి తెలుసుకుంటూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు.



## రాష్ట్ర క్రీడ కన్వీనర్‌గా వక్త్యా రమేష్ నాయక్ నియామకం

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

సేవాలాల్ సేన రాష్ట్ర కార్యవర్గంలో క్రీడ కన్వీనర్‌గా వక్త్యా రమేష్ నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ సమక్షంలో ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పత్లావత్ రవి నాయక్, భూక్యా రమేష్ నాయక్, వనపర్తి జిల్లా చిట్యాల మండలానికి చెందిన నేనావత్ అరుణ్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవెంట్ సంస్థకు వెళ్తున్నానన్నాడు... తిరిగి రాలేదు

**కుషాయిగూడ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యం**

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**



కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన కలకలం రేపుతోంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సైనికపురి సాయిపురి కాలనీలో నివాసముండే రేణుకుంట దుర్గా ప్రసాద్ (వయసు: 36), ఈవెంట్ నిర్వాహకుడిగా పని చేస్తున్నారు. జూలై 25న శుక్రవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో "కాచిగూడలో ఉన్న ఆర్ డి ప్రో ఈవెంట్స్‌కి వెళ్తున్నా"ని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు.

అయితే అతను తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జిపిఎస్ ద్వారా అతని ఫోన్ లొకేషన్ ట్రేస్ చేశారు. లొకేషన్ ప్రకారం అతడు చివరిసారిగా హైటెక్ సిటీ సమీపంలోని దుర్గం చెరువు వద్ద ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడకు వెళ్లి గాలించినా అతని ఆచూకీ లభించలేదు.అపహరణ లేదా ఇతర కారణాలు అన్నది స్పష్టంగా తెలియక పోయినా, కుటుంబ సభ్యులు, బంధువులు పలుచోట్ల వెతికినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. దీంతో దుర్గాప్రసాద్ సోదరుడు రేణుకుంట సాయి నరేష్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పల,తెలంగాణ ముచ్చట్లు:**

దేవరుప్పుల మండలం పెద్ద మడూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కన్న పరుషరాములు, కర్రె యాకన్న, వర్రె సోమయ్య, ఇక్కుర్తి కలమ్మ కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం పరామర్శించారు. వారి ఇండ్లకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, పలువురు మండల, గ్రామ స్థాయి నేతలు పాల్గొన్నారు.




## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్,తెలంగాణ ముచ్చట్లు:**

కుషాయిగూడ పాత మార్కెట్ కాంటలో జరిగిన బోనాల ఉత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సమృద్ధులు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, శివ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

## సిహెచ్ సి ఆస్పత్రిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**హనుమకొండ:**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సిహెచ్సి ఆసుపత్రిని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి సేవలు, ఆస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డులో చికిత్స పొందుతున్న పేషంట్లతో వైద్య సదుపాయాలను అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వైద్య సేవలు నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సిహెచ్సి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయం సందర్శన కమలాపూర్ లోని తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. కార్యాలయంలో భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేస్తుండగా ఆ ప్రక్రియను పరిశీలించి వాటి వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## హోటల్ ను ప్రారంభించిన ఎస్సై ఊర సృజన్ కుమార్



**దేవరుప్పుల,తెలంగాణ ముచ్చట్లు:**

దేవరుప్పుల మండలకేంద్రంలో బోనగిరి రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రాజు భోజన హోటల్"ను మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ జిల్లా విజయ డైరీ చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, నాయకులు బుర్ర ప్రభాకర్, శివరాత్రి యాదగిరి, తోటకూరి వెంకన్న, రెడ్డి రాజుల ఎల్లప్ప, జక్కుల గంగరాజు, నీలారపు మహేష్, ఉప్పుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సగర సంఘం జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

- **ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్లో రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం చేసింది. వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులుగా తిరుపతయ్య సాగర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రాయుడు, కోశాధికారిగా సత్యం సాగర్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని పెద్దమందడి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. వీరితోపాటు పెద్దమందడి మండల సాగర సంఘం అధ్యక్షులుగా దిండు చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీగా తరలి వెళ్లిన సగర సోదరులు

**పెద్దమందడి మండల సగర సంఘం అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ సాగర్**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా సగర సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పెద్దమందడి మండల అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వెల్టూర్ గ్రామ సగర సోదరులు భారీగా తరలి వెళ్లారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో నూతన కమిటీ ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దమందడి మండల సగర సంఘం అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామం నుండి సగర సోదరులు భారీగా వెళ్లడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దిండు చంద్రశేఖర్ సాగర్, దిండు బాలస్వామి, కొత్త బాలస్వామి, వివేకానంద సాగర్, నాగరాజు, డి. బాలస్వామి, పూజ రామచంద్రయ్య, ప్రేమ్ సాగర్, శివానంద, పూజరి కేశవులు, అన్నెల బాలసాగర్, ధర్మేందర్, కొత్త నాగరాజు, ఏ .నాగరాజు, మిల్లర్ రాజు, ఏ .దస్తగిరి, బంగారి శ్రీను, వెంకటేష్, ఏ ,వెంకటయ్య సగర సంగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

**కీసర విద్యుత్ పరిధిలో ఫీడర్ నిర్వహణ, పిఎంఐ పనులు, క్యాపిటల్ పనులు & కింది ఫీడర్లపై డిసి పనులు కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదు. కీసర ఎస్ఎస్ నుండి 11 కె.వి వర్ధన ఫీడర్ ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు ఘోడుమకుంట గ్రామం , కుందన్‌పల్లి ప్రాంతాలను విద్యుత్ ఉండదు.యాద్గార్‌పల్లి సబ్‌స్టేషన్ నుండి 11 కె.వి యాద్గార్‌పల్లి ఫీడర్ మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్రం 05:00 వరకు విద్యుత్ ఉండని ప్రాంతాలు: యాద్గార్‌పల్లి**



**గ్రామం, చితారామ్మ ఆలయం, టింబర్ డిపో, ఎస్సి కాలనీ, యాద్గార్‌పల్లి గ్రామం, రామస్వామి కాలనీ, యాద్గార్‌పల్లి. కీసర విద్యుత్ ఏఈ/ఎస్.మురళీ కృష్ణ తెలిపారు.**

# సగరులను బీసీడీ నుంచి బీసీ ఏలకు మార్చాలి

- **స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సీట్లు కేటాయించాలి**
- **సగర కళ్యాణ మండపం నిర్మాణం చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే మేగారెడ్డి**

**మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని సంఘం ఫంక్షన్ హాల్ లో జిల్లా సగర సంగం ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల చిన్నారెడ్డి, పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ సాగర్ మాట్లాడుతూ సాగరులను బీసీ డీ నుండి బీసీ ఏలకు మార్చేలా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సాగర్ ఎమ్మెల్యేలను కోరారు. మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు అధిక సంఖ్యలో సర్పంచులు మరియు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసి సీట్లు కేటాయించాలని కోరారు. మొదటగా జిల్లా సగర సంగం అధ్యక్షుడిగా ఎన్నికైన మోడల తిరుపతయ్య సాగర్ నీ ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. మరియు ప్రధాన కార్యదర్శి కోశాధికారిని కూడా సన్మానించారు.ఈ సమావేశం ఉద్దేశించి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ బీసీ డీ నుంచి బీసీలకు మార్చే విధంగా ముఖ్యమంత్రితో చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. వనపర్తి నల్లచెరువు మినీ ట్యాంక్ బండ్ పైన భగీరథ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు అదే విధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరుల ప్రాతిపదికన సీట్లో కేటాయించి ఇస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మా నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు మరియు జెడ్పిటిసిలు మరియు మున్సిపల్ చైర్మన్ లకు అవకాశం కల్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా సగర సంగం అధ్యక్ష కార్యదర్శులను శాలువా పూలమాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు...

## వనదేవతల దర్శనంతో మేడారం జాతర ఏర్పాట్లకు శ్రీకారం

- **మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**

**తాడ్వాయి,తెలంగాణ ముచ్చట్లు:**



తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో వనదేవతలైన శ్రీ సమ్మక్క-సారలమ్మలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ఆదివారం దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించిన అనంతరం 2026లో జరగబోయే మహా జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ జాతరను కుంభమేళా స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు రూ.150 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు, రోడ్ల అభివృద్ధి, విద్యుత్ వసతులు వంటి అంశాలపై ఇప్పటికే కార్యాచరణ ప్రారంభమైందన్నారు. భక్తుల వసతి కోసం మేడారంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

ఆనంతరం తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి సీతక్క, కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ప్రజాపక్షంగా చేరికలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- **హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేసిన తర్వాత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటివరకు ఆన్లైన్ చేసిన భూభారతి దరఖాస్తులను గురించి స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్ ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ పూర్తయిన వెంటనే సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చల్లా ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ రహీం పాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గురుకుల విద్యాలయం సందర్శన**

హసన్పర్తి ఎర్రగట్టు గుట్ట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వంటగదిని తనిఖీ చేసి విద్యార్థినులకు వండుతున్న భోజన పదార్థాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేశారు.

**పరీక్షా కేంద్రం సందర్శన**

హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు, లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి వాటి వివరాలను అధికారులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## మతము మతతత్వము మతోన్మాదము అనే అంశంపై సదస్సు

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**






తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 7 గంటలకు కమలానగర్ సిఐటియు ప్రాంగణంలో "మతము మతతత్వము మతోన్మాదము" అనే అంశంపై సదస్సు నిర్వహించబడింది. ప్రారంభంగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అతిథులను ఆహ్వానం పలికారు. మొదటగా ప్రారంభగీతం గురజాడ అప్పారావు రచించిన దేశభక్తి గీతం స్ఫూర్తి గ్రూప్ నాయకులు బొమ్మగాని రుక్కయ్య ఆలపించారు. సమావేశానికి అధ్యక్షులుగా కృష్ణమాచారి వ్యవహరించారు.

కృష్ణమాచారి మాట్లాడుతూ భారతదేశాన్ని మతోన్మాదం పెచ్చురిల్లి ఐక్యతకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. మతం వ్యక్తిగతంగా ఉన్నంతవరకు ఎటువంటి నష్టం లేదని, దానిని సామూహికం చేసి ఇతరులపై బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని ఎదిరించి నిలబడకపోతే దేశ భవిష్యత్తు చిన్నా భిన్నం అవుతుందని అన్నారు. మొదటగా ట్రేడ్ యూనియన్ నాయకులు జి శ్రీనివాసులు ప్రసంగించారు. ప్రజలను మెజారిటీ మాదంటూ అన్ని రకాలుగా చీలికలు తీసుకొచ్చి తమ ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నా రని ఇది దేశ భవిష్యత్తుకు ఎంతో నష్టకరమని చెప్పారు. అంతేకాకుండా యాజమాన్యాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగానూ పోరాడాల్సిన కార్మిక వర్గాన్ని మతాల పేరిట, కులాల పేరిట అటు యాజమాన్యాలకు,ఇటు ప్రభుత్వానికి అంట కాగుతున్నారని చెప్పారు. ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలని అన్నారు. ప్రధాన వక్త ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు బండారు రవికుమార్ మాట్లాడుతూ భారతదేశంలో 600 సంవత్సరాలు పైగా ముస్లింలు పరిపాలించారు అప్పుడు హిందూ మతానికి నష్టం జరగలేదు దాదాపు 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారు పరిపాలించారు. వాళ్లు క్రైస్తవులు అయినప్పటికీ హిందూ మతానికి నష్టం కాలేదు. కానీ భారతదేశంలో అన్ని పదవులలోనూ హిందువులే రాజ్యమేలుతున్నప్పుడు ముఖ్యంగా రాష్ట్రపతి ప్రధానమంత్రి ఎలక్షన్ కమిషనర్ ప్రధాన న్యాయమూర్తి అందరూ హిందువులే ఉన్నప్పటికీ ఇప్పుడు భారతదేశంలో హిందువులకు ముప్పు వాటిల్లుతుందని ప్రచారం చేస్తూ పాలన యంత్రాంగం మీడియా అందరూ ఆర్ఎస్ఎస్ బిజెపి భావజాలంతో ప్రజల్లో బయోత్పాత్రాన్ని సృష్టిస్తున్నారని చెప్పారు.

ఇదంతా బూటకపు చర్య. ప్రజల్లో వైష్యమ్యాలు సృష్టించి హిందువుల ఓటు బ్యాంకు రక్షించుకుంటూ మిగిలిన ప్రజలను అనగ తొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మతోన్మాదం అంటే మెజార్టీ మతోన్మాదమే కాదు మైనార్టీ మతోన్మాదం కూడా ఐక్యతకు ముప్పు వాటిల్లుతుంది. ఈ రెండు మతోన్మాదాలు ఒకటికి ఒకటి పరస్పరం ఉపయోగించు కుంటూ ఉంటాయి. వీటికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడాలని కోరారు. అనేకమంది సభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. స్ఫూర్తి గ్రూపు నాయకులు శ్రీమన్నారాయణ ప్రసంగించారు.సమాచార హక్కు సాధన కమిటీ నాయకులు గగన్ కుమార్ వందన సమర్పణ చేయగా సదస్సు ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, జయరాజ్, శివన్నారాయణ, పి.బి చారి, బాలు, కేశవాచారి, చల్లా లీలావతి, శారద, ప్రవీణ, పటాక్ శీను, సిహెచ్ నాగేశ్వరరావు, షేక్షావలి, వెంకటేశ్వరరావు, జెన్నీ, గుమ్మడి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు మచ్చ కొండల గౌడ్ జన్మదిన వేడుకలు

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**



కాప్రా డివిజన్ మాజీ బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కొండల గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి వారి నివాసం లో శాలువాతో సన్మానం చేసి కొండల్ గౌడ్ ని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్రుద్దీన్, రేగళ్ల సతీష్ రెడ్డి, నంగునూరు మహేష్, ప్రవీణ్, కొప్పుల కుమార్, నవీన్ గౌడ్, కుమారస్వామి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు

◆ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**





జ్ఞానానికి నిలయాలు గ్రంథాలయాలు అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లోని అంచూరి ఫంక్షన్ హాలులో ముల్కనూరు ప్రజా గ్రంథాలయం కథోత్సవం2025 నమస్తే తెలంగాణ ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం, ముల్కనూర్ సాహితీ పీఠం సంయుక్తంగా జాతీయస్థాయి కథల పోటీల విజేతలు, కోడూరి రాజయ్య స్మారక క్విజ్ పోటీ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో సమాజంలో ఉన్నటువంటి చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియాలంటే చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఇందుకు గ్రంథాలయాలు దోహదపడతాయన్నారు. ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయం జ్ఞానానికి వేదిక నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజా గ్రంధాలయాలు ఏర్పాటు ద్వారా సమాజ నిర్మాణానికి అంకురార్పణ చేయాలన్నారు. గ్రంథాలయం సమాజానికి ఉపయోగపడాలన్నారు. నేటి సమాజంలో బంధాలు తగ్గిపోతున్నాయని అన్నారు. సమాజంలో చిన్న చిన్న కారణాల వల్ల అనేక అనర్థాల వరకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ముల్కనూర్ ప్రజా గ్రంధాలయం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. విద్యను అందుకు పుచ్చుకున్న వారు జీవితంలో ఎదిగారని అన్నారు. విద్యకు ఎవరూ కూడా దూరంగా ఉండవద్దని, చుట్టూ ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. సామాజిక స్పృహ ను కలిగి ఉండాలని అన్నారు. గ్రంధాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తన వంతు సహకారాన్ని అందిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ కథోత్సవానికి 470 కథలు రావడం గొప్ప విషయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కథలు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో ముల్కనూరు ప్రజా గ్రంధాలయాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగు సాహిత్యానికి ముల్కనూరు వేదిక గా నిలవడం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.

ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాసులు మాట్లాడుతూ సొంత ఊరికి సహాయపడాలనే ఉద్దేశంతో పలువురుతో కలిసి ప్రజా గ్రంథాలయం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రూ. 12లక్షలు గ్రంథాలయ అభివృద్ధికి మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయంలో చదువుకున్న వారిలో దాదాపు 30మంది వరకూ వివిధ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి కథోత్సవానికి హాజరయ్యారని తెలిపారు. సాహిత్యానికి ముల్కనూర్ సాహితీ పీఠం పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో కథోత్సవం ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు యువతకు సూచించారు.

ఇక్కడి యువత సివిల్స్ లో విజయం సాధించాలన్నారు. సాహిత్యం పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి

సాహిత్యంలో ముల్కనూర్ ను మోడల్ గా తీసుకెళ్లాలని సూచించారు. తెలుగు వారంతా ఒక్కటే అనే విధంగా కథోత్సవ పోటీలు నిర్వహించారని పేర్కొన్నారు.

ప్రముఖ కవి అందెశ్రీ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంట్ లో గళమెత్తిన విషయం ఇంకా మనసులో నిలిచి ఉందని, తన జీవితాంతం గుర్తుంచుకుంటానని పేర్కొన్నారు. ముల్కనూర్ సాహితీ రథచక్రం ముందుకు కదలాలని ఆకాంక్షించారు. సహకార సంఘం, డెయిరీ నిర్వహణ తో ఎంతో గుర్తింపును ముల్కనూర్ సాధించిందన్నారు.

ములుకనూరు పేరు మొలకనూరు అని అన్నారు. సమాజంలో వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయని. అలాంటి వృద్ధులకు ప్రజా గ్రంథాలయం పొద్దుపొడుపు కావాలని ఆకాంక్షిచారు. ములుకనూరు ఎంతో గొప్ప ఊరు అని పేర్కొన్నారు. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజా గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు వంగ రవీందర్, కోశాధికారి లక్ష్మయ్య, ముల్కనూరు సాహితీ పీఠం కమిటీ ప్రతినిధులు, పలువురు కవులు రచయితలు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొప్పూరు - కొత్తపల్లి బ్రిడ్జిని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు నుండి కొత్తపల్లి రోడ్డు వరకు రూ. 329 లక్షల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జిని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పంచాయతీరాజ్ అధికారులతో పాటు స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని ఆవిష్కరించి బ్రిడ్జిని ప్రారంభించారు. అదేవిధంగా కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం వద్ద త్రిశూలం చౌరస్తా కు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయంలో శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇచ్చింది..

◆ కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీమతి కల్వ సుజాత

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఆర్యవైశ్యులకు స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు అన్ని రకాలుగా అండదండలు గా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం గాని తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కల్వ సుజాత అన్నారు స్థానిక హరిహరసత అయ్యప్ప స్వామి మండపం నందు నందు జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్యుల రాజకీయ చైతన్య ఆత్మీయ సమ్మేళనం నందు ఆమె పాల్గొని మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఎక్కడ ఉన్నా ఎలా ఉన్నా తాను అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తానని నిరుపేద ఆర్యవైశ్యులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని రాజీవ్ యువ వికాస్ అందేటట్లు చూస్తానని ధైర్యంగా మన హక్కుల కోసం మనం పోరాడాలని మన నిష్పత్తి ప్రకారం మనకు రాజకీయ సీట్లు కల్పించాలని రాబోయే ఎన్నికల్లో ఆర్య వైశ్యులకు అత్యధిక సీట్లు ఇప్పించాలని ఆర్య వైశ్య యువత రాజకీయాల్లోకి రావాలని తన వంతు కర్తవ్యం గా ఎక్కడినుండి ఏ ఆర్యవైశ్యుడు పోటీ చేసిన తాను వచ్చి వారి తరపున ప్రచారం చేస్తానని ఆమె తెలియజేసినారు. వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ తాను మొదటి నుండి ఆర్యవైశ్యులకు అండదండగా ఉంటున్నానని తాను ఈరోజు స్థానంలో ఉండటానికి ఆర్యవైశ్యులు యొక్క సహాయ సహకారాలు మాకు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఎన్నటికీ నేను వారిని మర్చిపోను అని ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ నుండి రాకేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న అధికారంలో లేకపోయినా ఆర్యవైశ్యుల కోసం కృషి చేయాలని తద్వారా మాత్రమే మంచి ఫలితాలను సాధించగలుగుతామని ఉన్నతమైన పదవులు లభిస్తాయని రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా ఆర్యవైశ్యులం కలిసి పోరాడుదాం అని 10 సీట్లు గెలిపించుకుందామని ఇప్పటికే ప్రభుత్వాలు ఆర్యవైశ్య కార్పొరేషన్ల కోసం స్థలాలు కేటాయించారని వాటి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేసినారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 40 ఏళ్ల నుంచి ఆర్య వైశ్యులు రాజకీయాల్లోకి ముందుకు రావడం లేదని వెనుక ఉండి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇకనుండి అయినా ముందుకు వస్తే కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల వాళ్లకి అండగా ఉంటుందని రాజకీయాల్లో ముందుకు వచ్చిన శ్రీ కొణిజేటి రోశయ్య గారికి ఎన్నో పదవులు ఇచ్చి ముఖ్యమంత్రిని గవర్నర్ ని ఆర్థిక మంత్రిని చేసిందని రాబోయే ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్యులకు తగిన స్థానం కల్పిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీశైలం అన్న సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు కోడుమూరి దయాకర్ వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు, కట్ల రంగారావు, బొర్రా రాజశేఖర్ శీలం నర్సిరెడ్డి సీతారాములు, కొప్పురావూరి వెంకటేశ్వర రావు రంగా జనార్ధన్ మిట్టపల్లి రాఘవరావు గ్రంధి ప్రవీణ్ పెనుగొండ ఉపేంద్రరావు మీట్టపల్లి శ్రీనివాసరావు తాడికొండ రాము అనుమోలు భాస్కరరావు గుండెల రవికుమార్ రాయల నాగేశ్వరరావు మైలవరపు శ్రీను కొప్పురావూరి శబరి వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు రాయల ఈశ్వరి మిరియాల నాగ శ్రీలత పెండ్యాల రోజా మిట్టపల్లి మంజుల అనుములు కుమారి గుండెల శబరి తదితరులు పాల్గొని ఆర్యవైశ్యుల ఐక్యత కు అందరూ కృషి చేయాలని కొని ఆడినారు





# అన్నా రండి...! హార్టీ వెల్కమ్....!!

◆ తన క్యాంపు కార్యాలయానికి తొలిసారి విచ్చేసిన వాకిటికి ఘనస్వాగతం పలికిన పొంగులేటి

**ఖమ్మం,తెలంగాణ ముచ్చట్లు:**



అన్నా రండి...! హార్టీ వెల్కమ్...!! అంటూ తొలిసారి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ పశుసంవర్ధక శాఖ మంత్రి, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్ చార్జి మంత్రిగా ఉన్న వాకిటి శ్రీహరికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఘనస్వాగతం పలికారు. కొత్తగూడెం నియోజకవర్గ పర్యటనను ముగించుకుని తిరుగు ప్రయాణంలో హైదరాబాద్ వెళ్తున్న వాకిటి శ్రీహరిని తన క్యాంపు కార్యాలయానికి రావాలని మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. తన ఆహ్వానం మేరకు విచ్చేసిన వాకిటికి శాలువా కప్పి మెమోంటోతో ఘనంగా పొంగులేటి సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మంజిల్లా విశేషాలు మంత్రి పొంగులేటి శ్రీహరికి వివరించారు. పొంగులేటి ఆతిథ్యాన్ని స్వీకరించిన శ్రీహరి శీనన్న ఆతిథ్యం బేష్ అని కితాబిచ్చారు.



# జర్నలిస్టు నేత సూరాం గోపాల్ చారికి ఘన సన్మానం

◆ సన్మానించిన పెద్దమందడి జర్నలిస్టులు

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండల పరిధిలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన, సీనియర్ జర్నలిస్ట్ సూరం గోపాల్ చారికి పెద్దమందడి ప్రెస్ క్లబ్ తరపున ఘన సన్మానం చేశారు. ఈ మేరకు జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయనను పెద్దమందడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం.ఈశ్వర్ అధ్యక్షతన మండల కేంద్రంలో జర్నలిస్టులు ఆయనకు శాలువాలు కప్పి మిఠాయి తినిపించి శుభాభినందనలు తెలిపారు. అనంతరం ఎస్.గోపాల్ చారి మాట్లాడుతూ... మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి అధికారులతో స్థల పరిశీలన చేయించాడని, త్వరలోనే మండల జర్నలిస్టులమంతా ఐక్యంగా వెళ్లి మరోసారి ఎమ్మెల్యేను సంప్రదించి స్థలంతో పాటు భవన నిర్మాణానికి కృషి చేద్దామని అన్నారు. జర్నలిస్టులకు మండల కేంద్రంలో కాకుండా వనపర్తి జిల్లా కేంద్రంలో ఇండ్ల స్థలాలు ఇచ్చేలా ఎమ్మెల్యేను ఒప్పించి స్థలాలు సాధించే కార్యాచరణను ఐక్యంగా చేపడతామని పిలుపునిచ్చారు. తనకు జిల్లా ఉపాధ్యక్ష పదవి వచ్చిన సందర్భంగా సహచర జర్నలిస్టులు ఘన సన్మానం చేసి అభినందనలు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస యాదవ్, చంద్రశేఖర రెడ్డి,వెంకట్ గౌడ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, గోపాల్, జి. నాగరాజు, ఎస్.అశోక్ కుమార్, బండి రాజు, బాజ శేఖర్, ఎన్.కృష్ణ యాదవ్, మన్యం, తదితరులు పాల్గొన్నారు.



# కాలనీల సమస్యలపై కాలనీ అసోసియేషన్ సభ్యులతో చర్చ

**నాగారం,తెలంగాణ ముచ్చట్లు:**



నాగారం సర్కిల్ పరిధిలోని టీపీఎస్ కృష్ణానగర్, హెవెన్ డౌన్ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై కాలనీ అసోసియేషన్ సభ్యులతో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ కలిసి చర్చించారు.

అసోసియేషన్ల ఆహ్వానంపై జరిగిన ఈ కాలనీ సందర్శనలో స్థానిక సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలపై చర్చ జరిగింది. కార్యక్రమంలో గోధుమకుంట మాజీ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి, గోధుమకుంట మాజీ వార్డు సభ్యులు చీర శేఖర్, టీపీఎస్ కృష్ణానగర్ కాలనీ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, హెవెన్ డౌన్ కాలనీ అధ్యక్షుడు బండారి రమేష్, ఈరయ్యతో పాటు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.




# టిఫిన్ టైమ్ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:**

డా . ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమల నగర లో నూతనంగా ఏర్పాటు చేసిన టిఫిన్ టైమ్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని మహిపాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, వంజరి ప్రవీణ్, రాజు, హోటల్ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలతకు నివాళులర్పించిన అడపా అనిల్ చౌదరి..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతుల ప్రథమ వర్ధంతి ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువనేత అడపా అనిల్ చౌదరి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ రాజకీయ ఉద్దండుడు, మా అందరికీ ఆదర్శనీయుడు కృష్ణమూర్తి లేకపోవడం బాధాకరమన్నారు. ఆ మహనీయుడు ఆశయాలు, సిద్ధాంతాలు, అభివృద్ధి కోసం కాంగ్రెస్ సైనికులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ హాజరైన కార్యక్రమాల్లో అనిల్ పాల్గొన్నారు.




# పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించండి...!

- వైరారోడ్డులో రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న కారు
- నలుగురు యువకులకు తీవ్రగాయాలు
- కాన్వాయ్ లో క్యాంపు కార్యాలయానికి వస్తు ఘటనను చూసి ఆగిన మంత్రి పొంగులేటి
- అధైర్యపడొద్దు... నేనున్నానని భరోసా
- వెంటనే కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని ట్రాఫిక్ సీఐ సాంబశివరావుకు ఆదేశాలు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**


ఆపదలోనూ నేనున్నా అని మరోమారు చాటుకున్నారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి .... వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు ఢీకొన్న ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు తీవ్రగాయాలు అయ్యాయి. ఇదే సమయంలో కొత్తగూడెం నియోజవకర్గ పర్యటనను ముగించుకుని ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి వస్తున్న మంత్రి పొంగులేటి ఆ ఘటనను చూసి కాన్వాయ్ ను ఆపారు. అధైర్యపడొద్దని.... నేనున్నానని ప్రమాదంలో గాయపడిన యువకులకు భరోసా ఇచ్చారు. అక్కడే ఉన్న ట్రాఫిక్ సీఐ సాంబశివరావును దగ్గరకు పిలిచి క్షతగాత్రులను త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా వైద్యులను ఆదేశించారు.



# చిన్నారి మహితా రెడ్డిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ వీడీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, లలిత కుమారి దంపతుల మనవరాలు (దగ్గుల ఉమేష్ రెడ్డి, సింధు దంపతుల కుమార్తె) మహితా రెడ్డి అన్నప్రాసన వేడుక ఆదివారం తల్లాడలోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి హాజరై చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు జివిఆర్, దగ్గుల నాగిరెడ్డి, కిషోర్ రెడ్డి, తేల్లూరి రఘు, తదితరులు పాల్గొన్నారు.



# సగరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

సగరుల అభివృద్ధికి తాను ఎల్లవేళలా తోడ్పాటును అందిస్తానని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సగరుల జిల్లా కమిటీ ఎన్నికలలో నూతన ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమానికి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య సాగర్ తో పాటు కమిటీ సభ్యులను వారు పుష్పగుచ్చాలతో శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వనపర్తి నియోజకవర్గం లో సగరులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని జిల్లా గ్రంథాలయ అధ్యక్షునిగా గోవర్ధన సాగర్ నీ, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా చీర్ల చందర్ ను, పలువురు కౌన్సిలర్లను, నాయకులకు సముచిత స్థానాలు కల్పించి గౌరవిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.గడిచిన పదేళ్ల టిఆర్ఎస్ కాలంలో సగరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో అన్ని కులాలకు సంబంధించిన ఇబ్బందులను నేరుగా చూశారని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగనన ప్రాతిపదికన సగరులకు దక్కాల్సిన అన్ని రకాల పదవులు దక్కుతాయని ఆయన అన్నారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలోని సగరుల సమస్యలను తాను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు వనపర్తి మినీ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్టపై సగరుడి విగ్రహావిష్కరణ చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ ,వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరవ సత్యం సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొబ్బూరి చంద్రయుడు సాగర్, జిల్లా కోశాధికారి గుంటి సత్యం సాగర్,రాష్ట్ర సగర సంగం గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికృష్ణ సాగర్, రాష్ట్ర సగర సంగం ముఖ్య సలహాదారుడు ఆర్పి ఆంజనేయులు సాగర్, యాదాద్రి సగర సంగం అధ్యక్షులు కెపి రాములు సాగర్, యాదాద్రి సంఘం గౌరవ అధ్యక్షులు బంగారు నరసింహ సాగర్, సగర సంగం మాజీ కార్పొరేటర్ దేవరకద్ర బాలన్న సాగర్, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్, యాదాద్రి సంఘం ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర సంఘం సముక్త కార్యదర్శి విష్ణు సాగర్, గ్రేటర్ హైదరాబాద్ సగర సంగం అధ్యక్షులు రవి సాగర, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆవుల వెంకట్ రాములు సగర, వనపర్తి జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజ సగర, జిల్లా ఉద్యోగుల సంఘం వేముల రాములు సగర, రాష్ట్ర శారదగా మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి సాగర్, వనపర్తి పట్టణ సాగర సంఘం అధ్యక్షులు చీర్ల గోవర్ధన్ సాగర్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్ సాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్, పాన్గల్ మండల్ టిఆర్ఎస్ అధ్యక్షులు వీరాసాగర్, తదితరులు సాగర్ లు పాల్గొన్నారు.



# దశదినకర్మ కు హాజరైన వివిధ పార్టీల మండల నాయకులు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండల మాజీ జడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి తండ్రి నరసింహ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఆదివారం పెద్దమందడి మండల కేంద్రం లోని ఆయన నివాసంలో దశదిన కర్మ కార్యక్రమం జరిగింది. దశదిన కర్మ కార్యక్రమానికి మండలనికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యాడ్ డైరెక్టర్ శివ శంకర్, వెల్టూర్ మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్,గుండెల ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు కాజా హుస్సేన్, మండల నాయకులు పాల్గొన్నారు.



# నేడే వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్బుల ప్రమాణ స్వీకారం...

- అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు, జాల పుల్లారావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు జాల పుల్లారావు మరియు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం రాత్రి 7 గంటలకు మిట్టపల్లి గార్డెన్స్ లో జరుగుతుందని ఇన్స్టాలేషన్ ప్రోగ్రాం చైర్పర్సన్ ఉంద్రు శ్యాంబాబు ప్రకటనలో తెలిపారు. ప్రమాణ స్వీకారం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ అమృతవల్లి కోటేశ్వరరావు చేయిస్తారని తెలిపారు క్లబ్బుల నూతన సభ్యులచే ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ యానాల మోహన్ రెడ్డి ప్రమాణం చేయిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేస్తారని విశిష్ట అతిథులుగా వైస్ డిస్టిక్ గవర్నర్ 2 కోడె సతీష్ కుమార్ మాజీ గవర్నర్లు ఆచవరపు రాఘవరెడ్డి పి గోపాల్ రెడ్డి మోత్కూరి మురళీధర్ రావు దార కృష్ణారావును పాల్గొంటారని శ్యాం బాబు తెలిపారు. గౌరవ అతిధులుగా డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ చిలుకూరి రామకృష్ణ జి ఎల్ టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా చైల్డ్ వుడ్ క్యాన్సర్ కోఆర్డినేటర్ కొరకొప్పుల శ్రీధర్ గౌడ్ వైరా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రమాణస్వీకారం మహోత్సవంలో డాక్టర్ కాపా మురళి కృష్ణ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వైరా లయన్స్ క్లబ్బుల కుటుంబ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా శ్యాం బాబు తెలిపారు.





# బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్గా రాజారపు సుమన్

**ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ధర్మసాగర్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న రాజారపు సుమన్ను బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్గా నియమించారు.

ఈ నియామకం ధర్మసాగర్ మండలంలో పార్టీకి క్రమశిక్షణ, విస్తరణలో మరింత ఊతమిచ్చేలా, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయావకాశాలను బలపరిచేలా దోహదపడుతుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.




ఈ సందర్భంగా రాజారపు సుమన్ మాట్లాడుతూ...“తనపై నమ్మకాన్ని ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన డాక్టర్ తాటికొండ రాజయ్యకు కృతజ్ఞతలు. పార్టీ విజయానికి నిబద్ధతతో కృషి చేస్తాను” అని అన్నారు.

# బంగారం చోరీ కేసులో మహిళ అరెస్టు

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసాయి సంతోషి జ్యువెలరీ షాపులో ఈ నెల 21న రాత్రి జరిగిన భారీ చోరీ కేసులో పోలీసులు ఒక మహిళను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఆమె నుంచి 14తులాల బంగారం స్వాదీనం చేసుకున్నారు. కేసు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ వెల్లడించారు. ఆదివారం ఉదయం పోలీసులు సూర్యాపేట హైటెక్ బస్టాండ్లో తనిఖీలు చేస్తుండగా ఖమ్మం పరిధిలోని నాయుడుపేటకు చెందిన మేకల యశోద అనుమానాస్పదంగా కనిపించింది.

ఆమె బ్యాగును తనిఖీ చేయగా శ్రీసాయి సంతోషి జ్యువెలరీ షాపులో చోరీకి గురైన కొన్ని ఆభరణాలు లభ్యమయ్యాయి. ఆభరణాలు అమ్మేందుకు హైదరాబాద్కు వెళ్తూ హైటెక్బస్టాండ్లో పట్టుబడింది. ఆమెను స్టేషన్కు తరలించి విచారించగా బంగారం షాపులో దొంగతనం చేసిన నిందితులకు ఆశ్రయం ఇచ్చి చోరీకి సహకరించినట్టు అంగీకరించింది. దొంగలించిన బంగారం ఇక్కడ అమ్మితే అనుమానం వస్తుందని నేపాల్కు తీసుకెళ్లి అమ్ముదామని దొంగలు నిర్ణయించారు.

ఈమేరకు నిందితులకు ఆశ్రయం ఇచ్చి సహకరించిన అమర్ బట్, మేకల యశోద ఖర్చులకు కొన్ని బంగారు ఆభరణాలు ఇచ్చి మిగతా ఐదుగురు నిందితులు నేపాల్కు వెళ్లిపోతున్నట్లు వారికి చెప్పారు. నిందితురాలు ఇచ్చిన సమాచారం మేరకు ప్రత్యక్షంగా చోరీకి పాల్పడిన నేపాల్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన మొత్తం ఐదుగురిని గుర్తించామని ఎస్పీ తెలిపారు.



నిందితులంతా ఖమ్మంలో దొంగతనాలు చేసి దొరికిపోయారని, అక్కడ చోరీ చేసే మళ్లీ దొరికిపోతామని, సూర్యాపేట పట్టణాన్ని ఎంచుకున్నారన్నారు. ఈ కేసులో జ్యువెలరీ షాపు యజమాని రెండున్నర కిలోల బంగారం, కొంత నగదు దొంగతనానికి గురైనట్టు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వెంకటయ్య, ఎస్ఐ శివతేజ తదితరులు పాల్గొన్నారు.

# బెండకాయలతో ఈ రోగాలన్నీ పరార్..!

మన శరీరం ఆరోగ్యంగా ఉండాలి అంటే కచ్చితంగా కూరగాయలు పండ్లు తింటూనే ఉండాలి.. వీటివల్ల మన శరీరానికి కావలసిన విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు కూడా లభిస్తాయి..బెండకాయ మొక్క మాల్వేసి కుటుంబానికి చెందిన మొక్క కావడంతో దీనిని ఫ్రై లేదా సాంబార్.. పుల్లగూర వంటివి చేసుకోవచ్చు. ఇందులో బోలెడు ఔషధ గుణాలు ఉండడం వల్ల క్యాన్సర్గుండె జబ్బులను కూడా రాకుండా చేస్తాయట. ఆయుర్వేద ప్రకారం బెండకాయ జీర్ణక్రియకు చాలా ఉపయోగపడుతుందని దీనివల్ల వేడి కూడా తగ్గుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. బెండకాయలలో ఉండే విటమిన్స్ విషయానికి వస్తే..%A,జ,ఖ% తో పాటు క్యాల్షియం, పొటాషియం ,ఐరన్ వంటిది పుష్కలంగా లభిస్తాయి. బెండకాయలు అతి తక్కువ క్యాలరీలు కలిగి ఉండడం వల్ల ఎక్కువ గా తినవచ్చు.బెండకాయలలో ఉండే పీచు పదార్థాలు డయాబెటిస్ రోగులను రక్తంలో ఉండే చక్కెర స్థాయిలను కూడా నియంత్రించడానికి చాలా ఉపయోగపడుతుంది. దీనివల్ల వీరికి ఎక్కువగా ఆకలి అనేది వేయకుండా చేస్తాయి. బెండకాయలలో ఉండేటువంటి పీచు పదార్థం వల్ల చెడు కొలెస్ట్రాలను కూడా తగ్గించడానికి ఉపయోగపడతాయి. అలాగే మలబద్ధక సమస్యను కూడా నివారించడానికి బెండకాయలు ఉపయోగపడతాయి. బెండకాయలలో ఉండేటువంటి విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడుతుంది.బెండకాయలలో ఉండే ఫోలేట్ వల్ల గర్భిణీ స్త్రీలు వీటిని తినడం చాలా మంచిది. బెండకాయలలో విటమిన్ %ఖ% ఎక్కువగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాది. బెండకాయలలో ఉండేటువంటి బీటా కెరీటం కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచడానికి చాలా ఉపయోగపడుతుందట. బెండకాయలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ క్యాన్సర్ వంటి కణాలను సైతం పెరగకుండా నిరోధించడానికి ఉపయోగపడుతుంది. బెండకాయలలో గుండె విటమిన్-%జ% వల్ల చర్మం జుట్టు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరిచేలా చేస్తుంది. లేత బెండకాయలు తినడం వల్ల ఎక్కువగా అందులో పోషకాలు ఉంటాయి.. బెండకాయలను ఎన్ని విధాలుగా అయినా సరే మనం తినవచ్చు. అయితే ఎక్కువ సేపు ఉడికించి తినడం వల్ల అందులో పోషకాలు నశిస్తాయి





# శరీరంలో మంటను తగ్గించే కూరగాయలు

ఇన్ఫ్లమేషన్ అనేది గాయం, ఇన్ఫెక్షన్ నుండి రక్షించడానికి మన శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ యొక్క సహజ ప్రతిస్పందన. కానీ దీర్ఘకాలిక మంట గుండె జబ్బులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.మన శరీరంలో మంటను పెంచడంలో లేదా తగ్గించడంలో మనం తినే ఆహారాలు కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి శరీరంలోని వాపులను తగ్గించడంలో సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉన్న కొన్ని కూరగాయలను తెలుసుకుందాం. 1. బెల్ పెప్పర్ : విటమిన్లు %A, జ%, యాంటీ ఆక్సిడెంట్లు, బెల్ పెప్పర్ లేదా క్యాప్సికమ్‌తో ప్యాక్ చేయబడి మీ శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు సహాయపడతాయి.2. క్యారెట్ : క్యారెట్‌లో బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎగా మారే వర్ణద్రవ్యం. విటమిన్ ఎ వాపును నిర్వహించడానికి, ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది.3. బీట్రూట్ : బీట్‌రూట్‌లో బీటాలైన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది.4. టమోటాలు : అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్న టొమాటోలో లైకోపీన్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలకు ప్రసిద్ధి చెందిన యాంటీఆక్సిడెంట్. లైకోపీన్ యొక్క అధిక స్థాయిలు వాపును తగ్గించగలవని మరియు దీర్ఘకాలిక హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవని అధ్యయనాలు చూపిస్తున్నాయి. 5. ఉల్లిపాయ : ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే సమ్మేళనం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. అలాగే ఉల్లిపాయల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వాపును తగ్గించడంలో సహాయపడుతుంది మరియు మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. 6. చేపలు : సాల్మన్, సార్డినెస్ వంటి చేపలలో ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. దీర్ఘకాలిక మంటను ఎదుర్కోవడానికి ఇది ఒక ముఖ్యమైన పోషకం. కావున అటువంటి చేపలను తినండి అని ఆయన అన్నారు.

# సబ్జా గింజలతో ఆరోగ్యం

పసిపిల్లల దగ్గరి నుండి పెద్ద వారి వరకు అనేక అనారోగ్య సమస్యలకు గురి అవుతారు. ముఖ్యంగా చాలామంది వడదెబ్బకు గురి అవుతారు. అలాగే వేడి కారణంగా అనేక సమస్యలతో బాధపడుతుంటారు. అయితే ఇలాంటి సమయంలో సబ్జా గింజలు అనేవి ఎండాకాలంలో ఎంత ఉపయోగపడతాయి. చాలామంది సబ్జా గింజలను తక్కువ చేయడం..ఇవేమి చేస్తాయి అని అనుకుంటారు. కానీ వీటి ఉపయోగాలు.. ఆరోగ్యానికి చేసే మేలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టారు. మరి సబ్జా గింజలు ఉపయోగాలు ఏంటి..? తదితర విషయాలు తెలుసుకుందాం. శరీరాన్ని వేడి నుంచి రక్షించడంలో సబ్జా గింజలు కీలకపాత్ర పోషిస్తాయి. మెరుగైన ఆరోగ్యాన్ని అందించడంలోను వీటి పాత్ర ఉంటుందని ఆయుర్వేదం చెబుతోంది. సబ్జా గింజలను పచ్చిగా తినలేరు. వీటిని నీటిలో నానబెట్టిన తరువాత తీసుకుంటే వీటి ప్రయోజనాలు శరీరానికి అందుతాయి. డీహైడ్రేషన్, శ్వాసకోశ వ్యాధులు, మలబద్ధకం లాంటి వాటికి సబ్జా గింజలు మంచి ఔషధంగా పనిచేస్తాయి. కొబ్బరి నూనెలో సబ్జా గింజల పిండిని కలిపి రాయడంవల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి వ్యాధులను నయం చేస్తుంది. సబ్జా గింజల్లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య నుంచి బయటపడొచ్చు. రోజూ పడుకునే ముందు ఒక గ్లాసు సబ్జా గింజల పానీయం తాగితే మలబద్ధక సమస్య ఉండదు. అంతేకాకుండా శరీరంలో ఉన్నవ్యర్థాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలైన కడుపు మంట, ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తొలగిపోతాయి.



చక్కెర వేయకుండా అలాగే సబ్జా గింజల నీటిని తాగితే మధుమేహం అదుపులోకి వస్తుంది. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. నానబెట్టిన సబ్జా గింజలను గ్లాసు పచ్చిపాలలో వేసుకొని, కొన్ని చుక్కల వెనిలా కలిపి తాగితే టైప్2 మధుమేహంతో బాధపడే వారికి ఉపశమనం కలుగుతుంది.సబ్జా గింజలు శరీరంలో అమ్లత్వాన్ని తగ్గిస్తుంది. ఇది ఆమ్లత్వం, గుండెల్లో మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. నానబెట్టిన గింజలను తీసుకోవడం ద్వారా కడుపులోని సమస్యలను క్లియర్ చేస్తుంది. తద్వారా మంట నుంచి ఉపశమనం కలిగిస్తుంది.

కొబ్బరి నూనెలో పిండిచేసిన సబ్జా గింజలను కలిపి.. ఆ నూనెను ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం ద్వారా ప్రయోజనం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులను నయం చేయడంలో అద్భుతంగా పని చేస్తుంది. సబ్జా విత్తనాలను క్రమం తప్పకుండా తినడం వల్ల కొత్త చర్మ కణాలను రూపొందించడానికి అవసరమైన కొల్లాజెన్‌ను స్రవించడంలో మీ శరీరానికి సహాయపడుతుంది. సబ్జా గింజలు పొడవాటి, దృఢమైన జుట్టుకు అవసరమైన ఐరన్, విటమిన్ కె, ప్రొటీన్‌తో నిండి ఉన్నందు.. ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే, వీటిలో ఉండే యాంటీఆక్సిడెంట్ లక్షణాలు మీ చర్మం, జుట్టుకు అనేక రకాలుగా మేలు చేస్తుంది.

## ఈ ఫుడ్ తీసుకుంటే ఎన్నో హెల్త్ బెన్ ఫిట్స్

మీరు ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో సరైన ఆహార పదార్థాలను తీసుకుంటే, ఇది మీ రోజును ప్రారంభంలో ఉత్సాహంగా ఉంచడమే కాకుండా, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వు, ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వాటిని రాత్రిపూట నానబెట్టడం వల్ల జీర్ణక్రియ మరియు పోషకాలను గ్రహించడంలో సహాయపడే ఎంజైమ్‌లను విడుదల చేయడంలో సహాయపడుతుంది. గ్రీక్ పెరుగులో అధిక మొత్తంలో ప్రోటీన్ మరియు ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగు ఆరోగ్యం మరియు జీర్ణక్రియకు సహాయపడతాయి. అదనపు రుచి కోసం, పండ్లు లేదా తేనెతో కలపండి.చియా గింజలు పోషకాహార పవర్‌హౌస్, ఒమేగా3 ఫ్యాటీ యాసిడ్‌లు, ఫైబర్, ప్రొటీన్‌లు సమృద్ధిగా ఉంటాయి. నీటిలో నానబెట్టినప్పుడు, అవి జీర్ణక్రియకు సహాయపడే జెల్ లాంటి స్థిరత్వాన్ని ఏర్పరుస్తాయి. బొప్పాయిలో పపైన్ వంటి ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. బొప్పాయి పండును ఖాళీ కడుపుతో



తినడం వల్ల జీర్ణశక్తి పెరుగుతుంది. బచ్చలికూరలో ఐరన్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల పోషకాల శోషణను పెంచడంలో సహాయపడుతుంది. మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రసాన్ని కొద్ది మొత్తంలో తాగడం వల్ల మంటను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## స్విమ్మింగ్‌తో లాభాలు తెలిస్తే...!

ఈత కొట్టడం అలవాటు మాత్రమే కాదు అవసరం కూడా. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. కొన్నిసార్లు మీరు ఈత కొట్టవలసి రావచ్చు ఈత నేర్చుకోండి. ఈత అనేది ఒక కళ, కాబట్టి మీరు ఎప్పుడైనా ఈత నేర్చుకోవచ్చు. మీరు ఈత నేర్చుకోవడంలో కొంత ఆనందాన్ని పొందుతారు. మీరు కూడా స్విమ్మింగ్ చేయాలనుకుంటే ఈ సులభమైన ట్రిక్స్ పాటిస్తే స్విమ్మింగ్ చేయవచ్చు. అయితే.. ప్రతిరోజూ ముప్పై నిమిషాల పాటు ఈత కొట్టడం వల్ల అన్ని వయసుల వారికి, ఫిట్‌నెస్ స్థాయిలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వివిధ కండరాల సమూహాలతో పనిచేసే ఈ పూర్తి-శరీర వ్యాయామంతో బలం, ఓర్పు, వశ్యత పెరుగుతుంది. అదనంగా, తక్కువ-ప్రభావ ఈత అనేది అనారోగ్యాలు లేదా కీళ్ల సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు గొప్ప వ్యాయామం. ఈత హృదయ స్పందన రేటు మరియు రక్త ప్రవాహాన్ని పెంచడం ద్వారా గుండెను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. ఇంకా, ఈత అనేది ఒక అద్భుతమైన క్యాలరీ-బర్నింగ్ మరియు బరువు-నిర్వహణ వ్యాయామం. నీటి రిలాక్సింగ్ ప్రభావాలు మరియు శ్వాస యొక్క లయ స్వభావం ఒత్తిడి మరియు ఆందోళన స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఈత నీటిలో విశ్వాసం మరియు భద్రతను మెరుగుపరుస్తుంది మరియు ప్రాణాలను కాపాడుతుంది. మొత్తంమీద, రోజుకు 30 నిమిషాలు ఈత కొట్టడం వల్ల శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చు. అలాగే, మేము దాని అన్ని ప్రయోజనాలను జాబితా చేసాము. 1. బరువు తగ్గడం : స్విమ్మింగ్ కేలరీలను బర్న్ చేస్తుంది మరియు కొవ్వును సమీకరించడం ద్వారా శరీర కొవ్వును తగ్గిస్తుంది, బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది.2. హార్ట్ హెల్త్ : స్విమ్మింగ్ అనేది ఒక అద్భుతమైన వాటర్ ఏరోబిక్స్ వ్యాయామం, ఇది దీర్ఘకాలిక వ్యాధులు, గుండె సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో కండరాల స్థాయిని మరియు బలాన్ని పెంచుతుంది. స్విమ్మింగ్ అనేది గుండె-ఆరోగ్యకరమైన వ్యాయామం, ఇది ప్రయోజనకరమైనది.3. కీళ్ల నొప్పి తగ్గడం : ఈత కొట్టేటప్పుడు శరీరాన్ని ముందుకు నడిపించడానికి, ముందుకు నడపడానికి అవయవాలను, కోర్ని ఉపయోగించడం ద్వారా, ఇది కీళ్ల అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. వశ్యత, చలన పరిధిని పెంచుతుంది.

## ఫ్రిజ్‌లోంచి చల్లని నీరు తాగుతున్నారా..?



ఏప్రిల్ నెల మొదలైంది. వాతావరణం మారుతోంది.. వేడిగాలులు కూడా తీవ్రంగా ఉన్నాయి. సాధారణంగా వేసవిలో దాహం తీర్చుకోవడానికి రిఫ్రిజిరేటర్‌లోని చల్లని నీటిని తాగుతారు.కానీ అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. మనిషి శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వల్ల చల్లటి నీరు తాగితే తక్కువ ఉష్ణోగ్రత ఉన్న నీరు కడుపులోకి వెళ్లి శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేస్తుంది. దీంతో శరీరంలోని శక్తి వృథా అవుతుంది. కడుపులోకి చేరిన తర్వాత, ఇది శరీరంలోని జీవక్రియను నెమ్మదిస్తుంది. చల్లటి నీరు తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలను తెలుసుకుందాం. 1. ఆహారం జీర్ణం కావడానికి సమయం పడుతుంది: మీరు ఆహారం తిన్నప్పుడు, మీ కడుపులో యాసిడ్ ఉత్పత్తి అవుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. చల్లటి నీరు త్రాగడం వల్ల కడుపు ఉష్ణోగ్రత తగ్గుతుంది, ఇది యాసిడ్ ఉత్పత్తిని తగ్గిస్తుంది మరియు ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీంతో మలబద్ధకం వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువ.2. గుండెను ఒత్తిడికి గురి చేస్తుంది: మీరు చల్లటి నీటిని తాగినప్పుడు, మీ శరీరం దానిని వేడి చేయడానికి శక్తిని ఉపయోగించాల్సి ఉంటుంది. ఇది గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.3. దాహం తీర్చుతుంది: దాహం తీర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, నీటిని తీసుకోవడం వల్ల శరీరం దాహంగా అనిపిస్తుంది. హెల్త్‌లైన్ వెబ్‌సైట్ ప్రకారం, ఎవరైనా ఫ్రిజ్‌లోని చల్లని నీరు తాగితే దాహం తీరుతుంది కానీ శరీరానికి తగినంత నీరు అందడం లేదు. అటువంటి పరిస్థితిలో, చల్లని నీరు శరీరంలో నిర్జలీకరణానికి కారణమవుతుంది.

4. తలనొప్పి: చల్లటి నీరు తాగడం వల్ల కొందరికి తలనొప్పి వస్తుంది. చల్లని నీరు రక్త నాళాలను అడ్డుకోవడం వల్ల ఇది జరుగుతుంది, ఇది తలనొప్పికి కారణమవుతుంది. 5. గొంతునొప్పి: ఒక వ్యక్తి చల్లటి నీరు తాగడం అలవాటు చేసుకోని దానిని తాగడం ప్రారంభించినట్లయితే, అప్పుడు గొంతు నొప్పి వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఇది జలుబు మరియు దగ్గుకు కారణం కావచ్చు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక




# ప్రేమ పయనంలో..

నరేష్ ఆగస్త్య, రబియా ఖాతూన్ జంటగా నటించిన చిత్రం 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'. విపిన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమాదేవి కోట నిర్మాత. మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం ఆగస్ట్ 22న విడుదల కానుంది. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇదని..వినోదం, భావోద్వేగాలు ప్రధానంగా ఆకట్టుకుంటుందని దర్శకుడు తెలిపారు. ఫ్యామిలీ ఎలిమెంట్‌స్‌తో పాటు హృదయాన్ని స్పృశించే ప్రేమకథతో ఈ సినిమా అందరినీ మెప్పిస్తుందని హీరో నరేష్ ఆగస్త్య అన్నారు. రాధిక శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, విద్యుల్లేఖ, సుమన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జస్టిన్ ప్రభాకరన్, **రచన-దర్శకత్వం:** విపిన్.



# హీరో ఆరడుగులున్నా డోంట్‌కేర్..

'ఎత్తు అనేది పెద్ద సమస్యేం కాదు. అదే సమస్య అనుకుంటే రష్మిక నేషనల్ క్రష్ అయ్యేదా..? నిత్యామీనన్ ఇంతమందికి అభిమాన నటిగా ఎదిగేదా..?' అంటూ అంతెత్తు లేచించి తమిళ అందం ఇవానా. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'మన హీరోల్లో ఎక్కువమంది టాల్ బాయ్స్ కదా..! మీరేమో షార్ట్.. ఇబ్బంది కాదా..? అని ఓ విలేకరి అడగ్గా ఆమె పై విధంగా స్పందించారు. ఇంకా చెబుతూ 'హీరో ఎంత హైట్ ఉన్నా మేనేజ్ చేయగల కెపాసిటీ నాకుంది. నటికి టాలెంట్ ముఖ్యం. హావభావాలతో, అందంతో మెప్పించడం ముఖ్యం. తెరపై ఎత్తును ఎవరూ చూడరు. ఎవర్ని ఎలా చూపించాలనేది డీవోపీ చేతిలో ఉంటుంది. ఇప్పుడున్న టెక్నాలజీకి నన్ను హైట్‌గా చూపించడం పెద్ద పనేం కాదు. ఆరడుగుల హీరో పక్కన కూడా నటించి మెప్పించగల సామర్థ్యం నాకుంది.' అంటూ చెప్పుకొచ్చింది ఇవానా. 'లవ్‌టుడే' సినిమాతో తెలుగులోనూ గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాలభామ.. రీసెంట్‌గా 'సింగిల్' సినిమాతో తెలుగులో నేరుగా విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం త్రినాథరావు నక్కిన సినిమాలో కథానాయికగా ఇవానా ఎంపికైనట్టు వార్తలొస్తున్నాయి.

# అతను వీడియో కాల్‌లో బట్టలు విప్పమన్నాడు

ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కోకుండా బయటపడిన ఒక్క హీరోయిన్ లేదు అంటే అతిశయోక్తి కాదు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చినవారైనా.. స్టార్ హీరోయిన్లు అయినా ఏదో ఒక సమయంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నవారే. స్టార్ హీరో సరసన నటించే ఛాన్స్ కావాలంటే కమిట్ మెంట్ ఇవ్వాలి. మొదటి హీరోయిన్ గా ఛాన్స్ కావాలలంటే నిర్మాత రూమ్ కి వెళ్లాలి. అందంగా చుపించాలంటే సినిమాటోగ్రాఫర్ దగ్గరకు వెళ్లాలి.. అసలు ఇండస్ట్రీలో అవకాశం రావాలన్నా రూమ్ కి వెళ్ళాలి. ఇక్కడితో ఆగాయా అంటే లేదు. లైంగిక వేధింపులు.. షూటింగ్స్ లో, ఆడిషన్స్ లో ప్రెస్ మీట్ లలో ఇలా ఎక్కడా ఆడదానికి భద్రత లేదు. ఇది కేవలం ఇండస్ట్రీకి వచ్చే కొత్తవారికే కాదు. నట వారసురాళ్లకు కూడా తప్పడం లేదు. బాలీవుడ్ స్టార్ కమెడియన్ జానీ లివర్ కుమార్తె జామీ లివర్ సైతం క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు చెప్పడం ప్రస్తుతం సెన్సేషన్ గా మారింది. తండ్రి బాటలోనే కామెడీ నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది జామీ. తెలుగులో ఆమె ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో నటించింది. నరేష్, ఫరియా జంటగా నటించిన ఈ చిత్రంలో నరేష్ కు వదినగా ఆమె నవ్వులు పూయించింది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న జామీ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాన్ క్యాస్టింగ్ కౌచ్ సంఘటనను బయటపెట్టింది. 'కెరీర్ ప్రారంభంలో నాకు మేనేజర్ అంటూ ఎవరూ ఉండేవారు కాదు. ఎవరు ఆడిషన్ కు పిలవాలన్నా నాకే ఫోన్



వచ్చేది. ఒకసారి ఒక ఇంటెర్నేషనల్ సినిమాలో ఛాన్స్ అని ఒక వ్యక్తి వీడియో కాల్ చేశాడు. నేను కూడా కథ బాగా అర్థం కావాలని ఇలా ఎదురెదురు కూర్చొని మాట్లాడతాడేమో అని అలాగే ఉండిపోయాను. అతని ముఖం నాకు కనిపించడం లేదు. నన్ను మాత్రం అతను చూస్తున్నట్లు చెప్పాడు. కథ మొత్తం వివరిస్తూ.. చాలా మంచి పాత్ర. కామెడీతో పాటు చాలా బోల్డ్ గా ఉంటుంది అని చెప్పాడు. ఆ తరువాత నీ ముందు ఒక 50 ఏళ్ల వ్యక్తి ఉన్నట్లు ఊహించుకో.. నెమ్మదిగా బట్టలు విప్పు అన్నాడు. నేను షాక్ అయ్యా. వీడియో కాల్ లో ఇలాంటివి నాకు సౌకర్యంగా ఉండవు. బోల్డ్ పాత్ర అయితే నేను సీన్ లో చేస్తాను అని చెప్పాను. అతను వినకుండా ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. ఆ పాత్రకు నువ్వు సెట్ అవుతావో లేదో చూడాలి కదా. పర్లేదు బట్టలు విప్పు అన్నాడు. వెంటనే నేను నాకు ఇలా చేయడం సౌకర్యంగా లేదు అని టక్కున కాల్ కట్ చేశాను. అప్పటి వరకు నాకు క్యాస్టింగ్ కౌచ్ అంటే ఏంటో తెలియదు. ఇండస్ట్రీలో నా తండ్రి ఉండడం అదృష్టం. అప్పటివరకు ఇలాంటి ఇబ్బందులు ఉంటాయన్న మాటే కానీ, నెప్పడు అనుభవించలేదు. ఇక నా వరకు వచ్చాక తెలిసింది' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జామీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక జామీ వ్యాఖ్యలు విన్న నెటిజన్స్.. బయటవారికే కాదు .. స్టార్ వారసులకు కూడా క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులు ఉంటాయా.. ఆశ్చర్యంగా ఉందే అని కామెంట్స్ పెడుతున్నారు.

# కోట శ్రీనివాసరావు హీరోగా సినిమాల్లోకి రావాలని అనుకున్నారు..

**మాజీ ఎమ్మెల్యే సాధినేని ఆసక్తికర వ్యాఖ్యలు**

విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గురించి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు సామినేని ఉదయభాను ఆసక్తికర విషయాలను తెలియజేశారు. కోట హీరోగా సినిమాల్లోకి రావాలని అనుకున్నారని.. కానీ అప్పటికే ఆయన 40 ఏళ్లకు దగ్గరకు రావడంతో హీరో అవ్వడం కుదరలేదని చెప్పారు. అందుకే ప్రాణం ఖరీదు సినిమాలో చిన్న పాత్రతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారని అన్నారు. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో ఏర్పాటు చేసిన కోట శ్రీనివాసరావు సంతాప సభలో ఆయన ఈ విషయాలను పంచుకున్నారు. కోట శ్రీనివాసరావు 1978లో సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించి.. సుమారు 40 ఏళ్ల కెరీర్‌లో చలన



చిత్ర రంగంలో మరిచిపోలేని వ్యక్తిగా ఎదిగారని సామినేని ఉదయభాను కొనియాడారు. కోట శ్రీనివాసరావు హీరోగా రావాలని అనుకున్నారని.. కానీ అప్పటికే 40 ఏళ్లకు వచ్చేశారని చెప్పారు. కాబట్టే 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో చిన్న పాత్రలో వెండితెర మీద కనిపించారని అన్నారు. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళం, మలయాళం, కన్నడ ఐదు భాషల్లో దాదాపు 750 సినిమాల్లో నటించారని అన్నారు. కోట జీవితంలో మరిచిపోలేని సంఘటన ఏదైనా జరిగిందంటే.. అది ఆయన కుమారుడిని కోల్పోవడమే అని అన్నారు. పలుమార్లు ఆయన చాలా మందితో చర్చించిన విషయం ఏమైనా ఉందంటే.. అది తన కుమారుడి అకాల మరణం గురించేనని తెలిపారు. ఇక ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. బీజేపీ సిద్ధాంతాలను చాటిచెప్పి.. పాటించిన వ్యక్తి కోట అని అన్నారు. తెలుగువారిని, తెలుగు సినిమాను కాపాడటానికి ఆయన ఎప్పుడూ ముందు ఉండేవారని అన్నారు. తాను నమ్ముకున్న కలమా తల్లిని, చలన చిత్ర రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి అని అన్నారు. కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ప్రత్యేక గీతంతో విశ్వంభర పూర్తి

అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' చిత్రీకరణ పూర్తి చేసుకుంది. చిరంజీవి, బాలీవుడ్ నాయిక మౌనిరాయ్‌లపై తెరకెక్కించిన ప్రత్యేకగీతంతో షూటింగ్ కంప్లీట్ చేశామని మేకర్స్ తెలిపారు. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ స్పెషల్‌సాంగ్‌కు భీమ్స్ సిసిరోలియో స్వరాల్ని సమకూర్చగా కాసర్ల శ్యామ్ రచించారు. గణేష్ ఆచార్య నృత్యరీతుల్ని అందించిన ఈ పాటను వందమంది డ్యాన్సర్లతో గ్రాండ్‌గా తెరకెక్కించామని, చిరంజీవి తన సిగ్నేచర్ స్టెప్స్‌తో అదరగొట్టారని చిత్రబృందం పేర్కొంది. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకం నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు వశిష్ట పేర్కొన్న విషయం తెలిసిందే. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: వశిష్ట.





# ఆ దర్శకుడి చేతికి ఆదిత్య 999..?

బాలకృష్ణ 'ఆదిత్య 999' ఎప్పుడు మొదలుపెడతారు..?.. అభిమానుల్ని చాన్నాళ్లుగా వెంటాడుతున్న ప్రశ్న ఇది. ఈ సినిమాకు తానే దర్శకత్వం వహించనున్నట్టు గతంలో బాలకృష్ణ ప్రకటించారు కూడా. అయితే.. ఇప్పుడు బాలయ్య తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. 'ఆదిత్య 999' బాధ్యతను వేరొక దర్శకుడి చేతిలో పెట్టారు. ఆ దర్శకుడెవరో కాదు. బాలకృష్ణ వందవ చిత్రం 'గౌతమీపుత్ర శాతకర్ణి'ని అద్భుత విజయంగా మలిచిన క్రిష్ జాగర్లమూడే ఆ దర్శకుడు. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత మలినేని గోపీచంద్ సినిమాను ఆయన పట్టాలెక్కించనున్నారు. ఆ సినిమాతో పాటే 'ఆదిత్య 999'ని కూడా సమాంతరంగా చేసేందుకు బాలయ్య నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. మరో విశేషం ఏంటంటే.. 'ఆదిత్య 999'తోనే తన నట వారసుడు మోక్షజ్ఞను ఇంట్రడ్యూస్ చేయనున్నారు బాలకృష్ణ. దీనికి సంబంధించిన సన్నాహాలు శరవేగంగా జరుగుతున్నాయి. మరోవైపు క్రిష్ కూడా ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌లో బిజీ అయిపోయారు. అటు మలినేని గోపీచంద్ సినిమాకు, ఇటు 'ఆదిత్య 999'కు.. రెండు సినిమాలకూ సంభాషణలు అందించేది సాయిమాధవ్ బుర్రానే కావడం మరో విశేషం.

# చాంబర్ ఎన్నికల కోసం పోరాటం

షెడ్యూల్ ప్రకారం తెలుగు ఫిల్మ్ చాంబర్ ఎన్నికలు నిర్వహించాలని, లేని పక్షంలో పోరాటం చేస్తామని పలువురు నిర్మాతలు అల్టిమేటం ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో దర్శక నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కొందరు నిర్మాతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో నిర్మాతలు కేవస్ రామారావు, అశోక్‌కుమార్, బసిరెడ్డి, మోహన్‌గౌడ్, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవస్ రామారావు మాట్లాడుతూ..ఫిల్మ్ ఛాంబర్‌కు 50ఏళ్ల చరిత్ర ఉందని, అసోసియేషన్ గౌరవాన్ని కాపాడాలని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతో చరిత్ర ఉన్న ఫిల్మ్ ఛాంబర్‌లో నిరంకుశత్వం తగదని, వెంటనే ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రతాని రామకృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 30తో ఇప్పుడున్న కమిటీ గడువు ముగుస్తుందని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించకుంటే తామందరం రేపటి నుంచి ఇక్కడే కూర్చుంటామని నిర్మాత అశోక్ కుమార్ అన్నారు. ఎన్నికలు వాయిదా వేయడం నిబంధనలకు విరుద్ధమని, కొందరు స్వార్థంతో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని, తప్పకుండా ఎన్నికలు నిర్వహించి తీరాల్సిందేనని విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in